ప్రజాశక్తి

గురువారం 1 జూన్ 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విచారణ జరుపుతున్నఆర్‌డిఒ కిషోర్ తదితరులు

పోస్టుమార్టానికి లంచం డిమాండ్‌పై

ఆర్‌డిఒ విచారణ

పిఎం అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసిన వైద్యులు, సిబ్బందిపై బందరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఐ.కిషోర్ బుధవారం విచారణ చేశారు. పోస్టుమార్టం నిర్వహణకు మతుని కుటుంబ సభ్యుల నుండి రూ.5 వేలు డిమాండ్ చేసినట్లు అధికారులకు ఫిర్యాదు అందటంతో స్పందించిన ఆర్డీఓ విచారణ చేపట్టారు. పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదికను ఉన్నాతాధికారులకు అందిస్తామని ఆయన తెలిపారు.

వ్యవహారం వెలుగులోకి ఇలా...

బుధవారం ఓ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించాల్సిన డాక్టరుకు అసిస్టెంటుగా మహిళా సిబ్బంది హేమ విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ఆమెను తప్పించి వేరొకరికి అధికారులు డ్యూటీ వేశారు. దీంతో పోస్ట్‌మార్టం నిర్వహణలో అసిస్టెంట్‌గా ఉండాల్సిన హేమ (మిగతా 6లో)

అడ్డగోలుగా మట్టి తవ్వకాలు

ఎంఎల్ఎ పేరు చెప్పి ఎర్ర చెరువులో వ్యవహారం

ప్రజాశక్తి - హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం వేలేరు పరిధిలో ఉన్న ఎర్ర చెరువులో మట్టిని లూఠీ చేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు తెలుగుదేశంలో చక్రం తిప్పిన ఇద్దరు వ్యక్తులు ఇప్పుడు రంగు మార్చినట్లు ప్రచారం చేసుకుంటూ ఎంఎల్ఎ అనుచరులమంటూ అడ్డగోలు తవ్వకాలకు శ్రీకారం చుట్టారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలకు అడ్డేలేకుండా పోతోందని పేర్కొంటున్నారు. స్థానికులు, రైతుల కథనం ప్రకారం....అక్రమ సంపాదనకు అలవాటు వడిన కొంతమంది రాజకీయ నాయకులు, వారి అనుచరులకు ఈ చెరువు మట్టి కాసుల వర్షం కురిపిస్తోంది. అధికారుల అండదండలతో అక్రమంగా మట్టి తవ్వకాలు యదేచ్ఛగా జరిగిపోతున్నాయి. మైనర్ ఇరిగేషన్ అధికారులు ఇచ్చే చిన్నపాటి అనుమతులను అడ్డం పెట్టుకొని చెరువునే కొల్లగొట్టేస్తున్నారు. అయితే చర్యలు తీసుకునే నాధుడే కరువయ్యాడు. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మట్టి దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకువస్తున్నారు. వేలేరుకు చెందిన



చెరువులో మట్టి తరలిస్తున్న లారీ



పొక్లయిన్‌తో మట్టి తవ్వుతున్న దృశ్యం

సాల్మన్ రాజు, మేలమాటి కుసుమశ్రీ తమ సొంత ఖర్చులతో మట్టిని తమ పొలంలోకి తోలుకుంటామని, 4 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ అధికారులకు దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తును మైనర్ ఇరిగేషన్ అధికారులు అనుమతించారు. అయితే అనుమతికి మించి చెరువులో మట్టిని యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. చెరువులో పెడుతున్న పెద్దపెద్ద గోతుల వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. చెరువులోకి నీరు చేరితే ఆ గోతుల్లో పడి ప్రజలు చనిపోయే ప్రమాదం ఉంది. కానీ అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా చెరువులో మట్టిని వేరొక పొలాల్లోకిగానీ, వెంచర్లలోనికిగాని తోలకూడదని అధికారులు ఆంక్షలు పెట్టినా వాటిని పట్టించుకోవడంలేదు. ప్రైవేటు భూముల్లోకి తోలుకొని జేబులు నింపుకుంటున్నారు. వీరిలో వైసిపి, టిడిపి నాయకులుగా చలామణి అవుతున్న ఇద్దరు వ్యక్తుల పాత్ర ఉందని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఎంఎల్ఎ పేరును అడ్డం పెట్టుకుని అక్రమంగా మట్టిని అమ్ముకుంటున్నారని రైతులు చెబుతున్నారు. ఎంఎల్ఎ చెప్పారని, అందుకే మట్టి తరలిస్తున్నామని అక్రమ రవాణాదారులు చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ఈ అక్రమ మట్టి దొంగలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విజ్ఞాన యాత్రకు కార్పొరేటర్ల బృందం పయనం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కార్పొరేటర్ల బందం 15 రోజుల ఈశన్య రాష్ట్రాల విజ్ఞాన యాత్ర లో భాగంగా బుధవారం హైదరాబాద్‌కు బయలుదేరిన బస్సుకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జెండా ఊపారు. కార్పొరేటర్లు, అధికారులు అదనపు కమిషనర్ (జనరల్) శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) సత్యవతి, మేనేజర్ బి. శ్రీనివాసరావు కలిసి బస్సును ప్రారంభించారు. కార్పొరేటర్ల బందంలో 29 మంది వైసిపి వారు, ఎనిమిది మంది టిడిపి వారు, ముగ్గురు కో-ఆప్టేడ్ సభ్యులు ఉన్నారు. స్టడీ టూర్ సమన్వయకర్తగా డా.రవి చంద్, వి.ఎ.ఎస్, అసిస్టెంట్ ఇంజనీర్ కె.యేసుపాదం, ఇద్దరు సహాయక సిబ్బంది ఉన్నారు. ఈ బందం 1వ తేదీ ఉదయం హైదరాబాదు నుండి బయలుదేరి గౌహతి మున్సిపల్ కార్పొరేషన్, 3న షిలాంగ్ మున్సిపల్ కార్పొరేషన్, 6న జలపాయిగురి మున్సిపల్ కార్పొరేషన్, 7న గ్యాంగ్ టక్ మున్సిపల్ కార్పొరేషన్, 10న డార్జిలింగ్ మున్సిపల్ కార్పొరేషన్, 12 కోల్‌కతా నగరపాలక సంస్థల్లో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించి వివిధ ప్రాజెక్టలపై అధ్యయనం చేస్తారు.

ప్లాస్టిక్ కాలుష్యం నివారణపై ప్రత్యేక దృష్టి

యుఎన్‌ఇపి అంతర్జాతీయ సదస్సులో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : ప్లాస్టిక్ కాలుష్యం నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామం (యుఎన్‌ఇపి) వారు వారు మే 25 నుండి 28వ తేదీ వరకు ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో "నగరాలలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ ఫోరమ్" నిర్వహించారు. హౌసింగ్, పట్టణ (మిగతా 6లో)



అంతర్జాతీయ సదస్సులో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్



గంజాయి పట్టుకున్న పోలీసులు

160 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - గన్నవరం : ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీల్లో 160 కిలోల గంజాయి పట్టుబడిందని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డీఎస్ఇఒ హరిబాబు తెలిపారు. బుధవారం గన్నవరంలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి నుండి మహారాష్ట్రకు ఇన్నోవా కారులో తరలిస్తున్న (మిగతా 6లో)

సహకార రంగానికి కొత్త జవసత్వాలు

సహకార శాఖ మంత్రి కాకాని

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సహకార రంగం పటిష్టతకు అందరూ కషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పారు. సహకార భూమి పక్ష పత్రికను మంత్రి బుధవారం నగరంలోని శ్యామనగర్ ఎన్జీవో కాలనీ లోని సహకార భూమి కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి కాకాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైసిపి సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్, సహకార భూమి పత్రిక మార్గదర్శకులు డి కేశవులు, సంపాదకులు అక్బర్ పాషా, వ్యవస్థాపక సంపాదక మండల సభ్యులు కెవి కష్ణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ సహకార రంగం ప్రస్తుతం చాలా వైబ్రేట్‌గా పని చేస్తున్నదని, సహకార రంగంలో ఉపాధి అవకాశాలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సహకార వ్యవస్థ రాజకీయ నాయకుల పునావాస కేంద్రాలుగా మారిపోవడం దురదష్టకరం అన్నారు. తమ తండ్రి సహకార సంఘం నుంచి రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేసుకున్నారు. సహకార వ్యవస్థ పై చాలామందికి సరైన అవగాహన లేదని, అలాగనే అధికారులకు కూడా తగినంత పరిజ్ఞానం లేకపోవడం వల్ల సహకార వ్యవస్థ దెబ్బతిన్నదని మంత్రి అన్నారు. సహకార వ్యవస్థను పునరుద్ధరించినందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 298 కోట్ల రూపాయలు నిధిని (మిగతా 6లో)

ఆరు మట్టి లారీలు సీజ్

ప్రజాశక్తి-మైలవరం : ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని రవాణా చేస్తున్న ఆరు లారీలను సీజ్ చేసినట్లు ఎస్సై హరి ప్రసాద్ బుధవారం తెలిపారు. రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామ సమీపంలోమామిడి తోటలో డంపు చేసిన మట్టిని మంగళవారం అర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని గణపవరం గ్రామంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. అందిన సమాచారం మేరకు మట్టిని తరలిస్తున్న 6 లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

విచ్చలవిడిగా మద్యం అక్రమ అమ్మకాలు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ, చందర్లపాడు మండలం పలు గ్రామాలలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా పుట్ట గొడుగుల పుట్టకొస్తున్నాయి. చిన్న బడ్డీ కొట్లు ఏర్పాటు చేసుకొని మద్యం వ్యాపారం చేస్తున్న అటువైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఒకవైపు ప్రభుత్వం మద్యం నిషేధమని చెబుతుంటే గ్రామాలలో మాత్రం మద్యం ఆపేది లేదంటూ మద్యం మాఫియా వ్యాపారం చేస్తున్నారు. ప్రజలు సమాచారం ఇచ్చిన ఎక్సైజ్ అధికారులు నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకి గ్రామాల్లో మద్యం అమ్మే వ్యాపారస్తులకు ఆర్థిక లావాదేవులు జరుగుతున్నాయని అను కుంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మద్యం అక్రమ అమ్మ కాలపై ఎక్సైజ్ అధికారులు స్పందించాలని ప్రజల కోరుతున్నారు.

జాతీయస్థాయి పోటీల్లో నందిగామ స్విమ్మర్ ప్రతిభ



సురేష్ కుమార్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కాకతీయ హెల్త్ క్లబ్ సిమ్మింగ్ అకాడమి ఈనెల 27,28 తేదీలలో ఎస్ బి కె ఎఫ్ 8వ జాతీయ ఛాంపియన్షిప్ 2023 న్యూఢిల్లీలో నిర్వహించారు . ఈ జాతీయ స్థాయి పోటీల్లో నందిగామకు చెందిన (స్థానిక బాలాజీ ఫ్యాన్ స్టోర్ నిర్వాహకుడు) వి సురేష్ కుమార్ సీనియర్ కేటగిరి ఫ్రీ స్టైల్ సిమ్మింగ్ 25 మీటర్స్ ఈవెంట్ నందు ద్వితీయ స్థానం సాధించారు. కాకతీయ హెల్త్ క్లబ్‌లో గత ఆరు నెలలుగా శిక్షణ పొందుతూ జాతీయస్థాయిలో ద్వితీయ స్థానంలో వచ్చినందుకు కాకతీయ హెల్త్ క్లబ్ స్విమ్మింగ్ అకాడమీ డైరెక్టర్ కాపా కార్తికేయ , కాకతీయ-అపోలో విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్ర నాథ్ సిమ్మింగ్ అకాడమీ శిక్షణ నిర్వాహకుడు గోపీచంద్‌కు హెల్త్ క్లబ్ గ్రూప్ సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు. ఇందులో భాగంగా నందిగామ కాకతీయ హెల్త్ క్లబ్ స్విమ్మింగ్ అకాడమీ నందు నందిగామ ప్రాంతాల నుండి శిక్షణ పొందుతున్న, పొందబోతున్న అందరిని జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇవ్వటమే కాకతీయ హెల్త్ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ పేర్కొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మెయిన్ బజార్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట శ్రీ సత్య దివాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు సత్యదివంగుల సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు సత్య దివ్యాంగ సేవాసమితి అధ్యక్షులు రామిరెడ్డి సూర్యం బుధవారం విలేకర్లకు తెలిపారు. సత్యదేవాంగుల సేవాసమితి కమిటీ సభ్యులు జల్లా రవి, అన్నవరపు నటరాజు, దేవత విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



మంచినీటి సమస్య పరిష్కరించాలని మహిళల నిరసన


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి-ఎ.కొండూరు : ఎన్టీ ఆర్ జిల్లా ఎ కొండూరు మండలం లోనీ పెద్దా తండా గ్రామ పంచాయితీ లో గత మూడు రోజులుగా కష్ణా జలాలు అందక పెద్దా తండా ప్రజలు దాహం కేకలు పెడుతున్నారని మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు గ్రామ ప్రజలతో కలిసి మంచినీళ్ల ట్యాంకు వద్ద బిందెలతో బుధవారం నిరశన కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు పి ఆనందరావు ఆళ్ల.అమ్మిరెడ్డి మాట్లాడుతూ తండాలలో కిడ్నీ వ్యాధుల ప్రబిలి బాధితులను మంచలకు అతుక్కుపోయి ఉంటె కనిసం ఈ ప్రభుత్వం వారి బాబోగులు పట్టించుకోక పొగా శుద్ధిచేసిన కష్ణా జలాలను అందించడం లో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ట్రాక్టర్‌ల ద్వారా అందేచే కష్ణా జలలను అందించడంలోఆర్డబ్ల్యూఎస్ అధికారులు తీరు కూడా సరిగా ఉండటం లేదన్నారు. కష్ణా జలాలను అందించే విషయంలో మండల స్థాయి అధికారులు తీరుతో ప్రజలు విసిగి వేసారిపోయారని ఈ మండే ఎండల్లో కనీసం తాగునీరును కూడా సరిగా అందించడం లేదన్నారు. మండలంలో ఉన్న అన్ని గిరిజన తండాలు గ్రామాల్లో కష్ణా జలాల సరఫరాను అధికారులు పునరుద్దించకపోతే సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విత్తనాల షాపులపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో విత్తనాలు షాపులపై విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు . విజిలెన్స్ ఏడి కళ్యాణ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ రవి ,రవి బాబు లు విత్తనాలు షాపులు తనిఖీ చేశారు. పట్టణంలోని విత్తనాలు షాపులు రైతు మిత్ర, రైతు నేస్తం వెంకట సాయి సీడ్స్ షాపులు తనిఖీ చేయగా స్టాక్ కరెక్ట్ గా ఉందని విజిలెన్స్ ఏడి కళ్యాణ్ తెలిపారు నందిగామలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తుండడంతో ఎరువులు షాపుల యజ మానులు షాపులు మూసివేసి బయటికి వెళ్లిపోయారు. కాగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం సందర్భంగా వేసవికాలంలో విత్తనాలు బుకింగ్ చేస్తున్న క్రమంలో యుఎస్ అగ్రిటెక్ పత్తి విత్తనం కు గిరాకీ ఉండడంతో గత ఏడాది బ్లాక్ అమ్మడం జరిగింది. ఈ ఏడాది కూడా అదే విత్తనం కోసం రైతులు ఎగబడుతుండటంతో యుఎస్ అగ్రిటెక్ విత్తనాలు బ్లాక్ లో అమ్ముతున్నారని రైతుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం


షాపులు తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

విజిలెన్స్ అధికారులు విత్తనాలు ఎరువులు షాపులపై దాడులు నిర్వహిస్తుండడంతో నందిగామలో చర్చ నీయాంశంగా మారింది. నూజివీడు విత్తనాలు కూడా బ్లాక్లో అమ్ముతున్నారని రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు స్పందించి ఖరీఫ్ సీజన్ నాటికి నాణ్యమైన, మన్నికైన , కల్తీ లేని విత్తనాలు రైతులకు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌బిఆర్‌సిఇలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మైలవరం : నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మిషన్ లైఫ్ -లైఫ్ ఫర్ ఎన్విరాన్మెంట్ అనే అంశంపై బుధవారం స్థాని ఎల్ బి ఆర్ సి ఈ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ వాతావరణం కలుషితం అవడం వల్ల అనేక అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ యూత్ ఆఫీసర్ సుంకర రాము, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శివ హరి ప్రసాద్,ఉమామహేశ్వర్ రెడ్డి,ప్రకతి క్లబ్ కోఆర్డినేటర్లు,యూత్ క్లబ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం : వసంత


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి మైలవరం : ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజల హదయాలలో సుస్థిర స్థానాన్ని సీఎం జగన్ సంపాదించుకున్నారని స్థానిక శాసన సభ్యులు వసంత కష్ణ ప్రసాద్ అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా బుధవారం స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి లేని పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కోవిడ్ కష్ట సమయంలో కూడా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా సీఎం జగన్ అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజు భార్గవి,ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ప్రసన్నలక్ష్మి రాణి, జడ్పిటిసి తిరుపతిరావు, పట్టణ అధ్యక్షులు పాల నారాయణరెడ్డి,వైస్ ఎంపీపీ రహీం,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో డాన్స్ పోటీలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ శాఖ గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్ సందర్భంగా నందిగామ గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం డాన్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు డాన్స్ , టీవీ, సెల్ఫోన్ వాటిని వాడే విధానం గురించి బుధవారం అవగాహన కల్పించారు. దుద్దుకూరి సుజాత, రాజకుమార్ మాస్టారు పాల్గొన్నారు.

కృష్ణ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కంచికచర్ల : సినీ నటుడు సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ 81 వ జయంతి వేడుకలు బుధవారం కంచికచర్ల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సూపర్ స్టార్ కష్ణ చిత్ర పటానికి సీనియర్ టిడిపి నాయకులు వడ్డెల్లి సాంబశివరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడపనేని లక్ష్మణరావు, గుత్తా ఓంకార్, వేమా వెంకట్రావు, బాజీ ఖాన్ పాల్గొన్నారు.

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి కంచికచర్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడివో కె.బాల శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల్లో విశిష్ట సేవలందించిన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ వేల్పుల సునీత , యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, వైసిపి నాయకులు చింతా రవి, రామకష్ణ, బుడ్డి సత్యం, తంగెళ్ళమూడి రామారావు, కాలవ పెదబాబు , కార్యదర్శి కనగాల రవికుమార్, మీర్జా వలి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ

- ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) సంచలన వ్యాఖ్యలు

ప్రజాశక్తి- మైలవరం : ప్రజల కోరుకుంటే మరొకసారి ఎంపీగా ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలుస్తానని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సంచలనం వ్యాఖ్యలు చేశారు. మైలవరంలోని ఎస్వీఆర్ జి నరసింహారావు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రూ.30 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన ప్రహరీ గోడను బుధవారం స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్‌తో కలసి ఎంపీ కేశినేని నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు వేరైనా ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. నియోజవర్గ అబివృద్ధికి నిధులు కేటాయించి కృషి చేస్తున్నానన్నారు. దేశంలోని టాటా ట్రస్ట్ సేవలను విజయవాడ పార్లమెంటు పరిధిలోకి తీసుకువచ్చానన్నారు. నా పరిధిలో ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి సిద్ధమన్నారు. నా మనస్తత్వానికి సరిపోతే ఏ పార్టీ అయినా ఓకే అన్నారు. విజయవాడ ఎంపీ టికెట్ టిడిపి తరఫున ఏ పిట్టలదొర పోటీ చేసినా తనకు అభ్యంతరం లేదని, నా మాటల్ని


ప్రహరీ గోడని ప్రారంభిస్తున్న ఎంపీ నాని, ఎమ్మెల్యే వసంత

టిడిపి ఎలా తీసుకున్న భయం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

బందరులో ఫ్లెక్సీల వార్

● అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీగా ఫ్లెక్సీల ఏర్పాటు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో గత రెండు రోజుల నుండి అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఫ్లెక్సిల వార్ జరుగుతోంది. " పేదలకు పెత్తందారులకు " మధ్య పోటీ పేరుతో స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య కుమారుడు పేర్ని కిట్టు పేరు మీద నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు ఆ పార్టీ నాయకులు. అయితే ఈ ఫ్లెక్సిలో జనసెన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను కించ పరిచే విధంగా ఉందని దీనికి దీటుగా జనసేన పార్టీ నాయకులు దీనికి బదులుగా మంగళవారం కోనేరు సెంటర్లో ఓ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.అయితే పోలీసులు ఆ ఫ్లెక్సిని చించి వేసి ఆ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన జన సేన పార్టీ నాయకులు కొరియర్ శ్రీను అనే వ్యక్తిని అరెస్ట్ చేసి బంటుమిల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనలో పోలీసులు తీరును ఆ పార్టీ నాయకులు బండి.రామకష్ణ,లంకిశెట్టి బాలజీ లు తీవ్రంగా ఖండించారు. పోలీస్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడాన్ని తప్పు పట్టారు. బుధవారం టిడిపి నాయకులు నగరంలో జగనాసూర రక్త చరిత్ర, బాబాయి గొడ్డలకి.. బంగారు భవిష్యత్తుకు మధ్య యుద్ధం పేరుతో ఫ్లెక్సీ లను ఏర్పాటు చేస్తుండగా పోలీస్ అధికారులు వచ్చి తొలగించేందుకు ప్రయత్నం చేశారు. అయితే పోలీసుల చర్యలను టిడిపి నాయకులు అడ్డుకున్నారు.అడ్డుకున్న వారిని అరెస్ట్ చేసి టిడిపి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అనుమతులు లేవంటూ చించి వేశారు. అయితే ముఖ్యమంత్రి పోర్ట్ పనులు ప్రారంభించాడని వచ్చినప్పుడు అధికార పార్ట్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఇప్పటి వరకు నగర పాలక సంస్థ అధికారులు తొలగించలేదు. దీనిపై నగర పాలక సంస్థ అధికారులు ప్రజల నుండి ప్రతి పక్ష పార్టీల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు.

అధికారులు న్యాయ బద్దంగా వ్యవహరించకపోతే తిరుగు బాటు అంటే ఏమిటో చూపిస్తాం : కొల్లు రవీంద్ర

అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించకపోతే తిరుగుబాటు అంటే ఏమిటో చేసి చూపిస్తామని మాజీ మంత్రి టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు రవీంద్ర పేర్కొన్నారు నగరంలో ఫ్లెక్సీల ఏర్పాటు, చించివేత ల స్థానిక నగరపాలక సంస్థ అధికారులను ప్రశ్నించారు. అయితే నగరపాలక సంస్థ అధికారులు ఫ్లెక్సీలు


ఫ్లెక్సిలను తొలగిస్తున్న పోలీసులు

ఏర్పాటుకు తాము ఎవరికి అనుమతులు ఇవ్వలేదని అదేవిధంగా తీసివేయమని కూడా ఎవరిని పంపించలేదని బదులిచ్చారు. దీంతో అక్కడి నుండే రవీంద్ర పోలీస్ అధికారులకు ఫోన్ చేసి ప్రశ్నించారు. అయితే పోలీస్ అధికారులు పొంతన లేని సమాధానం చెబుతూ ఫోన్ కట్ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఓటమి తప్పదని భయంతోనే ఇటువంటి వివాదాస్పదమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి గొడవలు సష్టించాలని పథకం పన్నారని ఆరోపించారు. అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని లేదంటే న్యాయస్థానాల ముందు, మానవ హక్కులను కోర్టులు ముందు నిలబేడతామని హెచ్చరించారు. అనంతరం బందర్ డిఎస్పి కి వినతిపత్రం అందజేశారు .కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్ ,కార్పొరేటర్లు, కార్యకర్తలు ఉన్నారు.



సిఐ కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : హనుమాన జంక్షన్‌లో నూతన సిఐ కార్యాలయానికి కష్ణా జిల్లా ఎస్‌పి జాషువా బుధవారం శంకుస్థాపన చేశారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సారాలుగా హనుమాన్‌జంక్షన్ సి.ఐ కార్యాలయం అద్దె ఇంట్లో కొనసాగుతోందని, త్వరలో ఈ స్థలం లో బిల్డింగ్ పనులు మొదలు పెడతారన్నారు. వీరవల్లి లో శిథిలావస్థకు చేరిన పోలీస్ క్వాటర్స్ ను కూల్చేసి త్వరలో నూతన ఇళ్లు నిర్మిస్తామని ఎస్‌పి జాషువా తెలిపారు.. ఈ కార్యక్రమంలో గన్నవరం డీ.ఎస్పీ జయసూర్య, సి.ఐ నరసింహమూర్తి, ఇతర పోలీసు అధికారులు, వైఎస్సార్ సిపి పార్టీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పెదపారుపూడిలో...

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మహానాడు వేదికగా రాష్ట్ర మహిళలను దష్టిలో పెట్టుకుని సెమి మ్యానిఫెస్టో ప్రకటించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అధ్యక్షతన ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని చంద్రబాబు చిత్రపటానికి వెంట్రప్రగడ టిడిపి కార్యాలయంలో బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు చేయబోయే వాటి గురించి మ్యానిఫెస్టోలో ప్రకటించడంతో పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు కూచిపూడి నాగ ఆదిత్య, పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు కలపాల కిషోర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్రంలో ప్రజలకు ఉపయెగపడే చంద్రబాబు, గుడివాడలో అరాచకలను అరికట్టే రావి వెంకటేశ్వరరావుల పాలన వచ్చే వరకు ప్రతి టిడిపి కార్యకర్త కృషి చేయాలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. బుధవారం టిడిపి మహిళా విభాగం, బిసి నాయకుల అధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దింట్యాల మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు 2024 జరిగే ఎన్నికల్లో టిడిపి చేయబోయే కొన్ని ఎన్నికల మేనిఫెస్టో - పేజ్ -1ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మేనిఫెస్టోను చూసిన వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. తెలుగుమహిళ పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు పోలాసి వాసు, శొంఠి రామకృష్ణ, తూము పద్మజా, బంటు రోజా, భోర శాంతి, మాదల సునీత పాల్గొన్నారు.


గుడివాడలో...


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలి : సిఐటియు

ప్రజాశక్తి - గుడివాడ : కార్మికులు ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి అన్నారు. బుధవారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను గుడివాడ రూరల్ మండలం శేరీదింటకుర్రు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ సిపి రెడ్డి మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన కలకత్తాలో ఏర్పడిందన్నారు. సిఐటియు ఏర్పడిన దగ్గర్నుంచి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మెలు చేస్తూ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాన్ని నిర్వహిస్తుందన్నారు. కేంద్రం అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక హక్కులను మార్పు చేస్తూ కార్మికులను యజమానులకు బానిసలుగా తయారు చేస్తున్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక కర్షక ఐక్యత ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ కొండ, మధు, నీలిమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

మంచినీటి పైప్‌లైన్ పనులకు మరమ్మతులు

ప్రజాశక్తి చల్లపల్లి : స్థానిక ఎన్టీఆర్ పార్క్ ఎదురుగా విజయవాడ చల్లపల్లి ప్రధాన రహదారి నడకుదురు రోడ్ మలుపు వద్ద ధ్వంసమైన మంచినీటి పైప్ లైన్ పునః వ్యవస్థీకరణ పనులను పంచాయతీ అధికారులు బుధవారం చేపట్టారు. నాణ్యత లోపం వలన రోడ్డుపై గుంట ఏర్పడ్డాయి. రహదారి వెంట నిత్యం వాహనాలు ఓవర్ లోడుతో తిరుగుతున్నాయి. ఇటీవల మలుపు వద్ద ప్రధాన రోడ్డు ధ్వంసమైంది. ఈక్రమంలో ఇటీవల ఓ ట్యాంకర్ లారీ దిగబడిపోవటంతో రక్షిత మంచినీటి పైప్ లైన్ ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ చేపట్టిన పైప్‌లైన్ పునః వ్యవస్థీకణ పనులను బుధవారం సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పనులను పంచాయతీ కార్యదర్శి సు కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్‌లు పర్యవేక్షించారు.



అగ్నిప్రమాద బాధితులకు సాయం



ప్రజాశక్తి పెద పారుపూడి : మండలంలోని వాన పాముల గ్రామంలో కాటూరి ప్రసాద్ రావు కు చెందిన ఒంటి నిట్టాడు పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబ సభ్యులు నిరాశ్రయులైన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయంగా నగదు, బియ్యం, దుస్తులు ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా ఆ కుటుంబ సభ్యులకు అందించినట్లు మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామ ంలో నూతన రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి బుధవారం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శంకుస్థాపన చేశారు. 21.80 లక్షల రూపాయలు నిధులతో ఈ భవన నిర్మాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ,జిల్లా రైతు విభాగ కార్యదర్శి కొండవీటి వెంకటనారాయణ ,వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

52వ రోజు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లి, చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గంగులవారి పాలెం రోడ్ లోని గస్తీ గది వద్ద ప్రారంభించిన మజ్జిగ పంపిణీ బుధవారం 52వ రోజుకు చేరింది. స్నేహ మెడికల్స్ అధినేత దాసరి వెంకట రమణ (చిన్నాజీ), ప్రాతూరి హర్షిణి, రవి, (అహ్మదాబాద్), మణిమాల (కొత్తగూడెం)ల సహకారం అందించగా ఈ కార్యక్రమాన్ని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావులు పాల్గొని మజ్జిగ పంపిణీని పర్యవేక్షించారు. స్వచ్ఛ కార్యకర్త ప్రాతూరి శాస్త్రి ఆధ్వ ర్యంలో బీడీఆర్, ప్రేమానందం, సుభాషిణి, మోర్ల శివ, వేముల శ్రీనివాస్, రాయపాటి మోహన్ సేవలు అందించారు.

వెనిగండ్ల అర్జున్‌రావుకు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక వికెఆర్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాల ఎదురు గల జీసస్ మిరాకిల్ చర్జి ప్రాంగణంలో వెనిగండ్ల పౌండేషన్ అధినేత, టిడిపి నాయకలు వెనిగండ్ల రాము అధ్వర్యంలో జరిగిన వెనిగండ్ల అర్జున్‌రావు సంతాప సభలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కేశినేని ఫౌండేషన్ అధినేత కేశినేని శివనాథ్ (చిన్ని)లు స్థానిక నేతలతో కలిసి అర్జున్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అర్జునరావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

చదువుతోపాటు ఆటలూ ముఖ్యమే



ప్రజాశక్తి పెదపారుపూడి : చదువతోపాటు ఆట పాటలు కూడా ముఖ్యమని గ్రంథా లయ పాలకురాలు ఎంవీఎస్ లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రంథాలయ శాఖలో ఆటపాటలు అనే అంశంపై విద్యార్థులతో పాటలు పాడించి, ఆటలు ఆడించి, చిత్రలేఖనం పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అగ్రగామి తేజ డివిఆర్ కళాశాల



ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని తేజ డివిఆర్ కాలేజి ఇంటర్మీడియట్, ఎంసెట్, జెయి మెయిన్స్ తదితర ఫలితాల్లో విజయపథంలో దూసుకుపోతుందని కళాశాల గౌరవ చైర్మన్ ఆళ్ల రాంబాబు, గౌరవ సలహాదారు షేక్ బాజీ షరీఫ్, ప్రిన్సిపల్ ఆదంవలీ, డైరెక్టరు శిరివెళ్ల శ్రీనివాసరావు తెలిపారు. తమ కళాశాలకు చెందిన సాధారణ విద్యార్థి ఎంపిసి గ్రూపులో వెయ్యి మార్కులకు 987 మార్కులు సాధించి నందిగామ టౌన్ టాప్‌గా నిలిచాడని పేర్కొన్నారు. సిఇసి గ్రూపులో 965 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు మినరల్ వాటర్ సదుపాయం, దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం, కేరిర్ గైడెన్స్‌పై విజయవాడ అధ్యాపకులచే ప్రత్యేక శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నిరంతరం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను సైతం ఫస్టు క్లాసు స్టూడెంట్‌గా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.

2022-23 ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాచబంటి రేణుక ఎంపిసి గ్రూపులో 987 మార్కులు సాధించి పశ్చిమ కృష్ణా ఫస్టు సాధించినట్లు చెప్పారు. అనంతుల భార్గవి 980 మార్కులు సాధించి నందిగామ టౌన్ టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. సిఇసి గ్రూపులో జెట్టి రక్షణ 965 మార్కులు, బైపిసి గ్రూపులో పిల్లి భారతి 931 మార్కులు సాధించినట్లు చెప్పారు. 2022-23 ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపిసి గ్రూపులో ముసలిమడుగు గాయత్రి 461, జెట్టిబోయిన శ్రీ విద్య 458, సలికిటి స్నేహ 458, కారంపూడి వెన్నెల 451 మార్కులు సాధించి నందిగామ టౌన్ టాపర్స్‌గా నిలిచారని పేర్కొన్నారు. బైపిసి గ్రూపులో కె.లక్ష్మీ ప్రసన్న 402, సిఇసిలో మత్తి నాగశ్రీ 429 మార్కులు సాధించినట్లు చెప్పారు.

జీపుయాత్ర జయప్రదం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కౌలు రైతు చట్టాన్ని సవరించాలని, భూయజమాని సంతకం తొలగించి కోటి మంది కౌలు రైతులు



జీవితాలను కాపాడాలని మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి, తక్కేలపాడు గ్రామాల్లో జీపు యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో నూటికి 70 శాతం మంది కౌలు రైతులు వ్యవసాయం సాగు చేస్తున్నారని, గతంలో కౌలు రైతులకు కార్డులు, సాగు ధ్రువీకరణ పత్రాలు వచ్చి కొద్ది మోతాదులో ఉపయోగపడ్డాయని, ఈ ప్రభుత్వం గతంలో ఉన్న కౌలు చట్టాలను రద్దు చేసింది అన్నారు. కౌలు రైతులకు న్యాయం జరిగేలా జూన్ 12వ తేదీ విజయవాడ నుండి ప్రకాశం బ్యారేజ్ మీదగా సిసిఎల్‌ఎ ఆఫీస్ మంగళగిరికి పాదయాత్ర కొనసాగింపు జరుగుతుందని ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కృష్ణ పాల్గొన్నారు.

షెల్ లూబ్రికెంట్స్‌కు ఆదరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: షెల్ లూబ్రికెంట్ మెకానిక్‌ల ఆదరణ పొందుతూ అగ్రస్థానంలో ఉంటుందని,రానున్న కాలంలో లూబ్రికెంట్‌లో ఉత్పత్తులను విస్తరించనున్నట్లు సంస్థ మార్కెటింగ్ మేనేజర్ అమిత్ ముగ్రే ఒక ప్రకటనలో తెలిపారు. మెకానిక్ కమ్యూనిటీ కోసం వారి ప్రయాణంలో భాగస్వాములుగా ఉండటంలో షెల్ సంస్థ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా షెల్ లూబ్రికెంట్ మెకానిక్‌ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి దగ్గరవుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే షెల్ లూబ్రికెంట్ ఈఏడాదిలో 80 వేల మంది కంటే ఎక్కువ మంది మెకానిక్‌లను చేరుకోవాలనే లక్ష్యంతో సప్నే హెూంగే అప్నే అనే వినూత్న ప్రచారంలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

వాడివేడిగా జగ్గయ్యపేట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: అధికార, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు వాగ్వివాదంతో సమావేశం వాడి వేడిగా జరిగింది. కో ఆప్షన్ నెంబర్ చైతన్య శర్మ వ్యాఖ్యలపై వాగ్వాదాలు జరిగాయి. కళ్లుండి చూడలేని కబోదులు టిడిపి కౌన్సిలర్లు అని వైస్ చైర్మన్ ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చిల్లకల్లు రోడ్డు శాంక్షన్ అయిందని కౌన్సిలర్ రామలక్ష్మి ప్రసాద్ అన్నారు. చిల్లకల్లు రోడ్డును వేయకుండా శ్రీరామ్ రాజగోపాల్ కాంట్రాక్టర్లపై బెదిరింపు చర్యలు చేశారని వైఎస్ఆర్‌పి ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ సామినేని వెంకట కష్ణ ప్రసాద్ విమర్శించారు. వారి బెదిరింపు చర్యలకు కాంట్రాక్టర్లు భయపడే పరిస్థితిలో లేరని సామినేని ఉదయభాను ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాశక్తి-వత్సవాయి: ఇందుగుపల్లి మునేరు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న డాక్టర్ను పట్టుకున్న సంఘటన మండలంలోని



ఇందుగుపల్లి గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు ఇందుపల్లి గ్రామం నుండి ట్రాక్టర్లో ఇసుకల్లోడు చేసుకుని మల్కాపురం వైపు వెళ తుండగా అక్కడ నుండి తెలంగాణకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు వత్సవాయి ఎస్సై అభిమన్య తెలిపారు వాల్టాయాక్ట్ ప్రకారం. కేసు నమోదు చేసినట్టు పేరుకు తెలిపారు. మునేరు నుండి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలికల జూనియర్ కళాశాలకు అనుమతి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ బాలికల జూనియర్ కళాశాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వటమే కాకుండా ఈ విద్యా సంవత్సరంలో క్లాసులు నిర్వహించేం దుకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోం ది. ప్రస్తుతం ఎంపిసి కోర్సుకు మాత్రమే అనుమతి రావటంతో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు ప్రత్యేకంగా పిజిటి సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్ తెలుగు ఇంగ్లీష్ సబ్జెక్టులకు స్టాఫ్‌ను కేటాయించారు.

ధూమపానం దుష్ఫలితాలపై కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జెవివి సభ్యులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ధూమపాన వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి జనవిజ్ఞాన వేదిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ఆసుపత్రిలో ధూమపాన దుష్ఫలితాలపై కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు కెఎస్ సర్దార్‌సాహెబ్ అధ్యక్షత వహించగా డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ పొగ తాగడం వల్ల 20 సంవత్సరాలు ఆయుష్షు తగ్గుతుందన్నారు. ధూమపానం చేసే వారికే కాకుండా పక్కన వున్న వారికి కూడా ఎక్కువ హాని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ల మురళీమోహన్, ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎం.మహేష్, ఎస్.నాగరాజు పాల్గొన్నారు.

ముసిపల్ కమిషనర్‌పై ముగిసిన విచారణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపల్ కమిషనర్ మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు టిడిపి కౌన్సిలర్ చుట్టుకుదురు శ్రీనివాస్ స్పందనలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో బుధవారం జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ముందుగా కమీషనర్‌పై ఫిర్యాదు చేసిన టిడిపి కౌన్సిలర్ చుట్టుకుదురు శ్రీనివాసరావును విచారించారు. అనంతరం వేధింపులకు గురైన మహిళలను చివరగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కమిషనర్ నుండి వివరాలు సేకరించారు. చైల్డ్ అండ్ ఉమెన్ కమిషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి ఉమాదేవితో కూడిన అధికారుల బృందం విచారణ నిర్వహించింది. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.

విద్యుత్ శాఖ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు: లక్ష్మీపురంలో రూ.35 లక్షలతో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సబ్ డివిజనల్ కా ర్యాలయాన్ని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్ష ణనిధి బుధవారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల నుండి



తిరువూరు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో అద్దె భ వనంలో ఉన్న విద్యుత్ కార్యాలయం ఎట్టకేలకు సొంత భవనంలోకి రావటంతో ఉద్యోగ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాగనర్సిరెడ్డి, జడ్పిటిసి వై.రామచంద్రారెడ్డి, పిఎసి ఎస్ చైర్మన్ తాళ్లూరి నవీన్‌కుమార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ప్రకాష్‌రెడ్డి, ఈఈ కృష్ణనాయక్, ఏడీఈ రామకృష్ణ, ఏఈ లు షఫీ, రాజ్కుమార్, పి.నాగరాజు, కె.వాసు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు పంచాయతీలో భగ్గుమంటున్న విభేదాలు



ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ పాలకవర్గ సభ్యుల్లో వర్గ విబేధాలు భగ్గుమంటున్నాయి. చైర్‌పర్సన్ పదవీ కాలం ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాలు పూర్తయి మూడో సంవత్సరం జరుగుతున్నా రాజీనామా చేయకపోవడంతో బుధవారం జరగాల్సిన కౌన్సిల్ సమావేశానికి అధికార వైసీపీలో 17 మంది సభ్యులకు తొమ్మిది మంది డు మ్మా కొట్టడమే విభేదాలకు సంకేతాలని కౌన్సిలర్ ఒకరు చెప్పారు. మొత్తం 20 మంది సభ్యులకు తొమ్మిది మంది అధికార సభ్యులతో పాటు ప్రతిపక్ష టిడిపికి చెందిన ముగ్గురు సభ్యులు కూడా గైర్హాజరవటంతో హాజరైన ఎనిమిది మంది సభ్యులతో కోరం సరిపోకపోవడంతో చైర్ పర్సన్ గత్తం కాస్తూరిభాయి కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారు. ఒప్పందం ప్రకారం ఛైర్మన్ గా మొద టి రెండేళ్లు కాస్తూరి భాయి, ఆతర్వాత మూడేళ్లు15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ కొనసాగుతారని అప్పట్లో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి చెప్పారు. దీని ప్రకారం కస్తూరిభాయి రాజీ నామా చేయాలని ప్రసాద్‌తో పాటు కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యేపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అయితే ఒప్పంద అనేది ఏమీలేదని, ఎమ్మెల్యే తో సంబంధం లేకుండా తాను డైరెక్ట్‌గా పార్టీ రాష్ట్ర స్థాయి అధినాయకత్వం నుండి ప్రభుత్వం ద్వారా చైర్మన్ పదవి తెచ్చుకున్నానని, తాను రాజీనామా చేయనని కస్తూరిబాయ్ చెబుతున్నారు. దీంతో అధికార వైసీపీలో చైర్మన్ కుర్చీ కోసం కుమ్ములాటలు ప్రారంభమయ్యాయని పలువురు చర్చించుకుంటున్నారు.

విత్తన దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని పలు విత్తన దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి వి వరలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్ లైసెన్స్, స్టాక్ రిజిస్టర్లు, పిసీలు, బిల్లు బుక్ లను తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మడం, నకిలీ విత్తనాలు ఎంఆర్పి రేటు కంటే అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆర్యవైశ్య యువజన సంఘ సమైక్య సేవా కమిటీ ఆధ్వర్యంలో 101 రోజులుగా చలివేంద్రం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పోలీస్ అవుట్ పోస్ట్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఐటి వింగ్ చైర్మన్ చక్కా సూర్య ప్రకాష్ గుప్త(నాని), చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు, వల్లాల విశేశ్వరరావు (విస్సు) తదితరులు పాల్గొన్నారు.

చేపలు, మాంసం మార్కెట్ పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ వారి అభ్యర్ధన మేరకు ఫిష్, మటన్ మార్కెట్ ను చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర మరియు కమిషనర్ నగమల్లేశ్వరారావు ఇంజినీరింగ్ సిబ్బందితో బుధవారం పరిశీలించారు. సుమారు 5 లక్షల రూపాయలతో ఫిష్, మటన్ మార్కెట్ వద్ద ఉన్న కాలువపై శ్లాబ్ వేసి పునఃనిర్మాణం చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. మార్కెట్ నందు అనధికారికంగా నిర్మించిన నిర్మాణాలు తొలగించుకోవలసినదిగా షాపు యజమానులకు సూచించారు. చేపలు, మాంసం విక్రయించు వారు అక్కడి పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసినదిగా కోరారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పురపాలక సంఘ పరిధిలోని 8వ సచివాలయమును బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్ జయరాం ఆకస్మిక తనిఖి చేయుట చేశారు. సదరు తనిఖి నందు సచివాలయ సెక్రెటరీల మూవ్మెంట్ రిజిస్టర్లు, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. రికార్డ్స్ సక్రమముగా ఉంచవలసినదిగా సూచించారు. సచివాలయమునకు సర్వీసెస్ కొరకు వచ్చినటువంటి ప్రజలను సచివాలయములో జరుగుతున్న పనులకు సంతప్తిగా ఉన్నారా లేక ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధూమపానం చేస్తే అనారోగ్య సమస్యలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పొగాకు, ఇతర మత్తు పదార్థాలకు ప్రజలంతా దూరంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి కోరారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** ప్రజలందరూ పొగాకు మరియు ఇతర మాదక పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జి.గీతాబాయి, జిల్లా అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి కె.రత్నగిరి ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాభాయి మాట్లాడుతూ పొగాకుతో వివిధ రకాల క్యాన్సర్లు చిన్న వయసులోనే వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా టొబాకో కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా డి అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను ఉచితంగా పొందటం ద్వారా ఈ వ్యసనం నుంచి బయటపడొచ్చునన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రత్నగిరి మాట్లాడుతూ పొగాకు వ్యసనం నుంచి బయట పడేందుకు మచిలీపట్నం గవర్నమెంట్ ఆసుపత్రిలో ఫార్మకో థెరపి కూడా అందుబాటులో ఉందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి పరాసుపేట సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, పరిపాలన అధికారి బి శివ సాంబి రెడ్డి, ఆరోగ్య విద్య బోధకుడు బి రాజేంద్ర కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి బి.సుకుమార్ జిల్లా సోషల్ వర్కర్ వేల్పూరి సుందర తారక రామారావు, కౌన్సిలర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, హరదీప్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలం కూచిపూడి సబ్ సెంటర్ (మొవ్వ పీహెచ్సీ) పరిధిలోని పలు ప్రాంతాలలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. కూచిపూడి సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఖాతాదారులకు దీనిపై అవగాహన కల్పించారు. కూచిపూడి పంచాయతీ వాలంటీర్ల సహకారంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ దాసరి శ్రీలక్ష్మి, హెచ్.వి. విజయ కుమారి, ఆరోగ్యకార్యకర్తకె. రామాంజనేయులు, సి హెచ్ ఓ కే దివ్య, ఆశా వర్కర్స్ జశాంక, శ్యామల, పద్మజాకుమారి,పలువురు పంచాయతీ వాలంటీర్లు పాల్గొన్నారు. **గన్నవరం :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గన్నవరం ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా సంతకాల సేకరణ, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గన్నవరం ఆర్‌టిసి డిపో మేనేజర్ పి.శివాజీ ముందుగా నవజీవన్ బాల భవన్ రూపొందించిన పొగాకు వ్యతిరేక పోస్టర్‌ని ఆవిష్కరించారు. 'నేను పొగాకుకు వ్యతిరేకిని" పేరుతో రూపొందించిన పోస్టర్‌పై మొదటి సంతకం చేశారు. అనంతరం పి.శివాజీ, గన్నవరం ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ సి.మధు సుధన్ మాట్లాడారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్, ఎఫ్ మమత, ఆర్‌టిసి డిపో సూపర్‌వైజర్ అబ్దుల్, సభ్యులు, బస్ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి సూచనల మేరకు జాతీయ సేవా పథకం యూనిట్ 1 ,2 ఆధ్వర్యంలో ధూమపాన వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగాధిపతి అన్నపరెడ్డి వీర కుమారి ధూమపానం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ధూమపాన వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరంర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మచిలీపట్నంలో ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ గీతాభాయి



మొవ్వ మండలంలో ర్యాలీలో



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గన్నవరం డిపో మేనేజర్ పి.శివాజీ

సేవాభావంతో అందరూ పనిచేయాలి

చిన జీయర్ స్వామి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రతిఒక్కరూ సేవాభావంతో పనిచేయటం ద్వారా జీవితంలో మంచి ఆనందాన్ని, సంతోషాన్ని, సంతృప్తిని పొందొచ్చునని త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి అన్నారు. మచిలీపట్నం మండలం చిన్నాపురం సమీపంలోని ఎన్.గొల్లపాలెం గ్రామంలో శ్రీ భగవాన్ శ్రీకృష్ణ, సరస్వతీమాత దేవాలయాల శిలావిగ్రహ, ధ్వజస్థంభాల ప్రతిష్టాపన మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో చిన జీయర్ స్వామి మాట్లాడారు. సరస్వతీ దేవీ సకల విద్యాస్వరూపిణి, చదువుల తల్లి ఆలయాన్ని నిర్మించిన నెలకుర్రు గొల్లపాలెం 'కృష్ణాజిల్లా బాసర'గా నిలుస్తుందన్నారు. ఎక్కడో పెద్ద పట్టణాల్లో మాదిరిగా ఒక మారుమూల కుగ్రామంలో అత్యంత సుందరంగా ఆలయాలు నిర్మించటం శుభపరిణామన్నారు. మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ గ్రామంలో శ్రీ భగవాన్ శ్రీకృష్ణ, సరస్వతీమాత దేవాలయాలను నిర్మించుకోవడం ఎంతో ఆదర్శమన్నారు. కార్యక్రమంలో శ్రీ భగవాన్ శ్రీకష్ణ, సరస్వతీమాత ఆలయాల సభ్యులు జడ్డు వెంకట గణపేశ్వరరావు (గణేష్), జడ్డు సాంబశివరావు, డొక్కు సుబ్బారావు, డొక్కు వివి అంకినీడు, జడ్డు గోగులు, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), మాజీ జెడ్పీటీసీ సభ్యులు లంకే వెంకటేశ్వరరావు (ఎల్వీయార్), సర్పంచ్ బండి దేవానంద్, మాజీ సర్పంచ్ వడ్డీ కాసులు, డాక్టర్ శంకర్, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చినజీవర్‌స్వామి

కన్నుల పండువగా శ్రీ శ్రీనివాస కళ్యాణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష శ్రీ శ్రీనివాస కళ్యాణం బుధవారం కన్నుల పండువగా జరిగింది. మహాక్షేత్రం అష్టమ వార్షికోత్సవాల్లో భాగంగా ఏటేటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పి.వి.కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల పర్యవేక్షణలో పి.వీరారెడ్డి, విజయలక్ష్మి, ప్రసన్న, కృష్ణవేణి తదితరులు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణతో పాటు కళ్యాణాన్ని జరిపించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. ఆడపిల్లలు లేని వారు లక్ష్మి, పద్మావతి దేవిలను తమ కన్యకా రత్నాలుగా భావించి దివ్యశ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర మార్గానుసారంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించటం వల్ల కన్యాదానం చేసినంత పుణ్యం లభిస్తుందని వేద పండితులు వివరించారు. అంతకు ముందు మహా శాంతి హోమం, అష్టోత్తర శత కలశాభిషేకం , అనంతరం వసంతోత్సవం, బంగ్లా ఉత్సవం, గరుడోత్సవం జరిగాయి. పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.



ఆదర్శప్రాయుడు సింహాద్రి బసవయ్య

ఎంఎల్ఎ రమేష్ ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సింహాద్రి బసవయ్య మాస్టారు వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో బసవయ్య చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దటానికి బసవయ్య తనవంతుగా కృషిచేశారన్నారు. ఆయన మృతి విద్యారంగానికి తీరనిలోటని పేర్కొన్నారు. హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్మృతి జ్ఞాపికను ప్రముఖ విద్యావేత్త కొండవీటి మురళీమోహనరావుకు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ విద్యాసంస్థల అధినేత కొండవీటి, యువ నాయకులు సింహాద్రి వికాస్, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్న, కాంట్రాక్టర్ సింహాద్రి లంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మురళీమోహనరావును సత్కరిస్తున్న అతిథులు

పర్యావరణ పరిరక్షణకు చర్యలు : కొడాలి నాని

ప్రజాశక్తి - గుడివాడ

వైసిపి ప్రభుత్వం, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కృషితో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రల్లో క్లస్టర్లు, డంపింగ్ యార్డుల్లో ఏర్పాటు చేస్తున్న చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాలతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.4 కోట్లతో పురపాలక సంఘ డంపింగ్ యార్డులో ఏర్పాటుచేసిన చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రానికి పూజా కార్యక్రమాలు బుధవారం కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి నగరంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అత్యాధునిక యంత్ర పనితనాన్ని అధికారులు కొడాలి నానికు వివరించారు. అనంతరం కొడాలి నాని మాట్లాడుతూ పూర్తిస్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో గుడివాడలో ఏర్పాటుచేసిన వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాల ద్వారా గుడివాడలో 20 ఏళ్ల డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. రెండు స్టేజీల ద్వారా చెత్త నుండి మూడు వేర్వేరు మార్గాల ద్వారా ప్లాస్టిక్, ఐరన్ రాళ్ళు, మట్టి ఇతర వ్యర్థాలు వేర్వేరుగా బయటకు రావడంతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. యంత్రాల నుంచి సేకరించిన వ్యర్థాలను జిందాల్, తదితర పరిశ్రమలకు తరలిస్తామన్నారు. ఏడు నెలల వ్యవధిలో డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన 50వేల మెట్రిక్ టన్నుల చెత్త, లారీల ద్వారా బయటకు పోతోందన్నారు. ఆధునిక యంత్రాల పనితనం వల్ల చెత్త నిల్వ ఉండకుండా, ఏరోజుకారోజు బయటకు పోవడంతో ఖాళీ అయిన ప్రాంతంలో పార్క్, గోడౌన్లు నిర్మిస్తామని ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు రూపొందించామన్నారు. నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల 20 ఏళ్లుగా వస్తున్న అనేక సమస్యలు, పరిసర ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయ్యిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ మండలం వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, పురపాలక సంఘం డి.ఈ ప్రవీణ్, వెంకట రాజు, సానిటరీ ఎస్సై అప్పారావు, పురపాల సంఘం పబ్లిక్ హెల్త్ , ఇంజనీరింగ్ అధికారులు, వ్యర్థాల పునరుద్ధరణ యంత్ర నిర్వహణ సంస్థ తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు, డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంత నివాసితులు పాల్గొన్నారు.



యంత్రాలను పరిశీలిస్తున్న కొడాలి నాని

మొదటి పేజీ తరువాయి



సహకార భూమి పత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాని

సహకార రంగానికి కొత్త జవసత్వాలు

కేటాయించారని ఆయన చెప్పారు అనుభవం ఉన్న వ్యక్తులు, జర్నలిస్టులు తీసుకొస్తున్నటువంటి సహకార భూమి పత్రిక విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సహకార రంగంలో తమ బ్యాంకు సాధించిన ప్రగతిని వివరించారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ సహకార రంగంలో పత్రిక రావడం మూదావమని, సీనియర్ జర్నలిస్టులు ఈ పత్రికను తీసుకురావడానికి సంకల్పించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి కేశవులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆదర్శవంతంగా నడుస్తున్న ఎలకుర్రు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,, పత్రికా అధిపతి,దేశోద్ధారక కాశీనాథ నాగేశ్వరరావు మనవడు కాశీనాథుని నాగేశవరరావును ఘనంగా సన్మానించారు.

పోస్టుమార్టానికి లంచం డిమాండ్‌పై ఆర్‌డిఒ విచారణ

లేకపోవడం, మంగళవారమే విధుల నుండి రిలీవైన పిఎం అసిస్టెంట్ శ్రీనివాస్ బుధవారమూ విధుల్లో కొనసాగడంపై పలువురు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎప్పటి నుండో ఇక్కడే పాతుకుపోయిన ఓ వ్యక్తి డాక్టర్లకూ, మతుని బంధువులకూ మధ్య బేరం కుదిర్చి ఒప్పందం చేసుకుంటాడు. అయితే బుధవారం మతుని బంధువులు అందుబాటులో లేకపోవడంతో పిఎం అసిస్టెంట్ పొరపాటున ఓ కానిస్టేబులుతో బేరానికి దిగాడు. దీంతో ఆ కానిస్టేబుల్ తనకేమీ సంబంధం లేదని, మతుని బంధువులతో మాట్లాడుకోవాలని సూచించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

పిఎం అసిస్టెంట్ శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం

మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అసిస్టెంట్ శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. వైద్యాధికారులు తనను ఈ వ్యవహారంలో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని మనస్తాపం చెంది ఆస్పత్రిలోనే పురుగుల మందును కూల్ డ్రింక్‌లో కలుపుకుని తాగి సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. దీంతో వెంటనే ఆయనకు ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం డబ్బులు డిమాండ్ చేసిన వ్యవహారంలో తన పాత్రేమీలేదని, తన పైఅధికారి ఆదేశానుసారం తాను డబ్బులు డిమాండ్ చేశానని అధికారులకు ఇచ్చిన స్టేట్‌మెంట్లో పేర్కొనట్లు తెలిసింది.

ప్లాస్టిక్ కాలుష్యం నివారణపై ప్రత్యేక దృష్టి

వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి సన్నిహిత సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్వహించడం, నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ప్రక్రియ దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సాగిన ఈ ఫోరమ్‌కు యుఎన్ఇపి ఆహ్వానం మేరకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రతిష్ఠ మాంగైన్, పోర్ట్ బ్లెయిర్ కార్యదర్శి స్మిత ఆర్ హాజరయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సులో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు నగర పాలక సంస్థ సుస్థిరమైన, సమ్మిళితమైన విధానం ద్వారా దష్టి సారించినట్లు తెలిపారు. అందుకు అవసరమైన చర్యలు ఇప్పటికే తీసుకున్నట్లు, విజయవాడ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడంలో, నియంత్రించడంలో ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేస్తున్నట్లు వివరించారు. మిగిలిన ప్రతినిధులు కూడా తమ తమ ప్రాంతాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి స్థిరమైన, సమ్మిళిత విధానంపై దష్టి సారించినట్లు చెప్పారు. నగరాలు, రాష్ట్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, పునర్వినియోగాన్ని పర్యవేక్షించేందుకు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు జాతీయ స్థాయి మార్గదర్శకాలను అనుసరించేందుకు జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయాలని ఫోరంలో ప్రతిపాదించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నిరోధించడంలో, నియంత్రించడంలో తమ అనుభవాలను వెల్లడించారు. పట్టణాభివద్ధికి సంబంధించిన అన్ని అంశాలు, ముఖ్యంగా వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించడంపై సదస్సులో చర్చించారు. పారిస్ మేయర్ అతిథులకు భోజన ఏర్పాటు చేశారు.

రీసైక్లింగ్‌పై చర్చ



ప్రజాశక్తి-విజయవాడ : మేరీ లైఫ్, మేరా స్వచ్ఛ్ షెహర్ కింద "సిటీ రీసైకిల్ కనెక్ట్" ఆన్‌లైన్ వర్క్‌షాప్‌కు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కెవి.సత్యవతి, స్వచ్ఛ బందం సభ్యులు మాజరయ్యారు. వివిధ రీసైక్లింగ్ సంస్థలతో కలిసి ఈ వర్క్‌షాపు నిర్వహించారు. రీసైకిల్, రీ సిటీ, ఎకోఎక్స్, ఎంఆర్ఎఐ, (మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ - ఇండియా), రీసైక్లింగ్, ఎన్విరాన్‌మెంట్ ఇండస్ట్రీస్ ఎజివిఎఫ్, జిఆర్ఎల్, ఎఐఆర్‌టిఆర్ఎ వంటి వివిధ రీసైక్లింగ్ సంస్థలు వర్క్‌షాప్‌లో పాల్గొని చర్చించాయి. రీసైక్లింగ్ ప్రక్రియలు, నాణ్యమైన వ్యర్థాల నుండి నాణ్యమైన ఉత్పత్తిని సష్టించే అవకాశాలను పరిశీలించాయి.

ఉద్యోగ విరమణ రోజునే పెన్షన్ ఆర్డర్ కాపీ



ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ గాంధీ కోపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న మహ్మద్ అబ్దుల్ సలీమ్‌కు బుధవారం విజయవాడ పిఎఫ్ ఆఫీసులో పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ పి.జవహర్‌లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

160 కిలోల గంజాయి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

160 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి కారు సీజ్ చేశామని తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు మహారాష్ట్రకు చెందిన షేక్ షేరు సాధిక్, మనోజ్ అమ్బాదాస్ కంబాలేగా గుర్తించారు. గంజాయి తరలింపులో మరికొందరు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిని కూడా అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. భారీస్థాయిలో గంజాయి పట్టుకున్న సిబ్బందిని అభినందించారు.




కెడిసిసి ఇంటి రుణాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సొంత ఇంటి నిర్మాణానికి కృష్ణా జిల్లా సహకార బ్యాంకు సరికొత్త పథకాన్ని తీసుకువచ్చినట్లు బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయంలో బుధవారం ఇంటి రుణాలను ఛైర్మన్ వినియోగదారులకు అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కొరకు ప్రారంభించిన కొత్త పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రు.75 లక్షల వరకు రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే కెడిసిసి బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో వుమ్మడి రాష్ట్రంలోనే మొదటి సారిగా లాకర్స్ సౌకర్యం ఏర్పాటు చేశామని వినియోగించుకోవాలన్నారు. అతి తక్కువ అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నివాసంలో బుధవారం చంద్రబాబు చిత్రపటానికి పట్టణ టిడిపి కౌన్సిలర్లు, మహిళ నేతలు పాలాభిషేకం చేశారు. మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకష్ణ, కంచేటి గీతారాణి, కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కర్ల శాంతకుమారి, నాయిని రజిని షేక్ గౌసియా, నకిర కంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, సామినేని మనోహర్, ఇర్రి నరసింహారావు నాయకులు కటికల అనిల్, కొర్రకోటి సైదులు, పున్న ఉపేంద్ర, మెడక కోటేశ్వరరావు, గుంజ నరసయ్య, గెల్లా వైకుంఠేశ్వర రావు కర్ల జోజి, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, సూరా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

విజయవాడ : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని 18 సంవత్సరాలలోపు బాలలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల పున:ప్రారంభం నాటికి బాలకార్మికలను గుర్తించి బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధ్యక్షతన ఆయన కార్యాలయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాలకార్మికులకు వ్యతిరేకంగా జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు జిలలో బాలకార్మికలను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలి. పోలీస్, మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో కమిటిగా ఏర్పడి బాలకార్మికులను గుర్తించాలన్నారు. జగ్గయ్యపేట, కొండపల్లి, ఆటోనగర్ పారిశ్రామిక ప్రాంతాలలోను కంచికచర్ల, జి. కొండూరు, మైలవరం ప్రాంతాలలో ఇటుక బట్టిలు తయారి కేంద్రాలు క్వారీల నందు క్షేత్రస్థాయిలో పర్యటించి ముందుగా బాల కార్మికులను గుర్తించి వారి పూర్తి సమాచారాన్ని సేకరించి కార్మికులుగా పని చేయిస్తున్నట్లు గుర్తించి పూర్తి ఆధారాలతో ఏపి షాప్స్ మరియు ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ 1988 ప్రకారం బాలకార్మికులుగా యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. బాలకార్మికులుగా విముక్తి లభించిన వారిని పునరావాస కేంద్రాలలో చేర్పించి బోజన వసతి సౌకర్యం కల్పించడంతో పాటు నిర్భంద విద్య పథకం కింద పాఠశాలలో చేర్పించాలన్నారు. కౌమార దశలో గుర్తించిన బాలకార్మికులకు ఆసక్తి గల చేతి వృత్తిలో శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో జీవనోపధి కల్పించినవారం అవుతారన్నారు. దుకానాలు, బంగారం, వెండి వస్తువుల తయారి, సంస్థలు, హోటల్స్, షాపింగ్‌మాల్స్ ఫస్ట్‌ఫుడ్ కేంద్రాలు, వాహనాల, మెకానిక్ షెడ్లు ప్రాంతాలలో బడిఈడు పిల్లలను గుర్తించాలన్నారు.

IN THE COURT OF THE HON□BLE VII ADDL.DISTRICT JUDGE, VIJAYAWADA
I.A.NO.615/2022 IN A.S.NO.265/2018
I.A.NO.614/2022 IN I.A.NO.1236/2018
IN
A.S.NO.265/2018

Between:
Malneedi Naga Raju ...Petitioner/Appellant
And
K.Kalai Selvan and others ...Respondents
To
The respondents 2 and 5
R2 Vasireddi Hima Bimdhu,
D/o Late Ramanadham, Hindu,
aged about 36 years, R/o Flat No.F-G3,
My Home Complex, Machavaram,
Vijayawada-4, Krishna District.
R5 Katikala Raja Bapanaiah,
S/o K.D.Gabriel, Christain, 70 years,
Properties, R/o D.No:74-16-8, Krishna
Nagar, Patamata, Vijayawada-10,
Krishna District.

పై నెంబరు అప్పీల్ దావాలో పై చెప్పిన పిటిషన్స్ లోని రెస్పాండెంట్స్ 2 and 5లకు శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా నోటీసులు జారీచేసి యున్నారు. కావున సదరు రెస్పాండెంట్స్ 2 and 5లు ది.12-7-2023వ తేది ఉదయం గం.10-30 ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనచో పరోక్షమున తీర్మానించ బడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచ డమైనది.

By order of the court
Vijayawada,
Date:25-5-2023.

Sri.M.Samba Siva Rao,
Smt.M.V.L.Gopi Ratnam,
Sri.M.Koti Nagaiah,
Advocates,
D.No:27-30-7, Akulavari Street,
Governorpet, Vijayawada-2,
Cell:9948092920

IN THE COURT OF THE HON□BLE IInd ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IANo.232/2021 in IA.No.19/2019
in
IP.No.56/2011

Between
Dhulipala Vijaya Lakshmi ...Petitioner/3rd Party
and
D.Satyanarayana Murthy & Others ...Respondents

ప్రతివాది(3): Subrahmani Palani Swamy S/o. V.M.Subrahmani, D.No.24-28/7-10, Beside Vijaya Nursing Training School, Rokallapalem, Vijayawada.

పై నెంబరు పిటీషనులో 3వ ప్రతివాది అయిన మీకు మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది.19-06-2023 కు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:19-06-2023
ది.31-05-2023

ఇట్లు
U.R.P.Srinivas,
న్యాయవాది, విజయవాడ.

IN THE COURT OF THE HON□BLE VIIth ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
AS No.199/2010

Between
Dhulipala Vijaya Lakshmi ...Appellant
and
Kaile Sanjeeva Rao & Others ...Respondents

ప్రతివాదులు:
4)Ruthala Praveen Kumar
S/o.Venkateswa Rao.
5)Ruthala Venkata Rajeswari
D/o.Venkateswa Rao.
Adress: D.No.43-105-2, Block No.105,
Geetha Mandiram Road, Ajit Singh Nagar,
Vijayawada-520015

పై నెంబరు అప్పీలులో 4వ మరియు 5వ ప్రతివాదులు అయిన మీకు మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది.19-06-2023 కు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:19-06-2023
ది.31-05-2023

ఇట్లు
U.R.P.Srinivas,
న్యాయవాది, విజయవాడ.

IN THE COURT OF THE XVI ADDITIONAL DISTRICT AND SESSIONS COURT AT NANDIGAMA
E.P. No. 769 of 2017 IN
ARB No. 702/2013

Between:
చోలమండలం ఇన్వెస్ట్ మెంట్ అండ్ ఫైనాన్సు కంపెని లిమిటెడ్ □□ DHR
And
కర్రి కొండలరావు మరియు ఇతరులు □□JDR
టు
కర్రి కొండల రావు తండ్రి శ్రీనివాస రావు, ఇంటి నెం.39-582, 39-1784, అనాసాగరం గ్రామం, నందిగామ మండలం, యన్.టి.ఆర్ జిల్లా

యీ దిగున షెడ్యులు దాఖలా పైన తెలిపిన మొదటి JDRకు సర్వ హక్కు భుక్తములు కలిగియున్న ఈ క్రింది ఉదహరించిన షెడ్యులు దాఖలా ఆస్తిని, శ్రీ కోర్టు వారు ది.14.06.2023వ తేదిన ఉదయం 1030 గం, లకు కోర్టు నందు బహిరంగ వేలము వేయబడును. సదరు వేలములో పాల్గొన దలచిన వారు స్వయముగా పై కోర్టు వారి ఎదుట హాజరు అయి వేలం పాట పడుకొగలరని తెలియ చేయుచున్నాము. షెడ్యులు యన్.టి.అర్ జిల్లా, నందిగామ సబ్ రిజిస్టరు వారి యిలాకా, నందిగామ మండలం, అనాసాగారం గ్రామ తాలూకు ఆర్.యస్.నెం.440/1ఎ, దాఖలా ఇంటి నెం.39-582 సమీపములో గల 248.5 చ.గ. లకు

హద్దులు:- తూర్పు:బజారు. దక్షిణం:కంచి మల్లికార్జున రావు , పడమర : కొండపల్లి నాగేశ్వర రావు, ఉత్తరం: రామిరెడ్డి నరసింహా రావు.

శ్రీ కోర్టు వారి అనుమతితో

ఇట్లు
Nandigama **షేక్ కరీముల్లా,**

సిఎం ప్రకటించిన నిధులు విడుదల చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-అవనిగడ్డ

గతేడాది అక్టోబర్ 20న అవనిగడ్డ డిగ్రీ కళాశాలలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేయాలని జనసేన నాయకులు డిమాండ్‌చేశారు. సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పి.శైలజ కుమార్‌లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడారు. కోడూరు ప్రధాన రహదారి కోసం రూ.35 కోట్లు, కరకట్ట



నినాదాలు చేస్తున్న జనసేన నాయకులు

మరమ్మత్తుల కోసం రూ.25 కోట్లు, అవనిగడ్డలోని సిసి డ్రైన్ల కోసం రూ.15 కోట్లు, డంపింగ్ యార్డ్ తరలింపు కోసం కొత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు రూ.10 కోట్లు, ఎడ్ల లంక గ్రామ వంతెన కోసం రూ.8.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లుగా సిఎం ప్రకటించారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయ్యిందన్నారు. ఈ కాలంలో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఏడు నెలల సమయం గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే ఒక్క రూపాయి కూడా మంజూరు చేయించలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, వార్డు సభ్యులు కన్నీళ్ల సాయి భార్గవ, బచ్చు రఘునాథ్, తమ్మిలి వేణు, భోగిరెడ్డి నాగేశ్వరరావు, చుండూరు రమేష్, దాసినేని నాగరాజు, బచ్చు ప్రశాంత్, బొప్పన పృథ్వీ, నారే పాలెం నాని, బత్తుల పవన్ కళ్యాణ్, హోసూరు అవినాష్, తుంగల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగంనేని రాజారావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

లయన్స్ సభ్యునిగా లింగంలేని రాజారావు అందించిన సేవలు చిరస్మరణీయమనీ, స్ఫూర్తిదాయకమని జిల్లా



రాజారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న క్లబ్ ప్రతినిధులు

మాజీ గవర్నర్ పుట్టగుంట సతీష్ కుమార్, వీరమాచినేని రామబ్రహ్మం కొనియాడారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం లింగంనేని రాజారావు సంతాప సభ నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యునిగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సేవా భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందించారని పలువురు వక్తలు పేర్కొన్నారు. పేదలకు ఉచిత న్యాయ సలహాలు ఇవ్వడంతో పాటుగా న్యాయ సేవలు అందించారనికొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ నాయకులు మేడికొండ బుచ్చిబాపయ్య, నందిగం స్వామి, అక్కినేని శ్రీనివాస పణీంద్ర, చలసాని వెంకటేశ్వరరావు, అక్కినేని రాఘవేంద్రరావు, గుమ్మడి శేషగిరి ,తుమ్మల నారాయణ, కాకుల సుబ్బారావు, మాకినేని శ్రీనివాసరావు, కళ్లేపల్లి నారాయణరావు,అట్లూరి శ్రీనివాస్, కొండపనేని రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న వైఎస్సార్ కాలనీల్లో గృహనిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అధికార యంత్రాంగానికి సూచించారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని నాగన్నగూడెం లేఔట్‌ను బుధవారం ఆయన సందర్శించారు. గృహ నిర్మాణాలు, అంతర్గత రహదారులు, కాలనీలో నీటిసరఫరా విద్యుత్ సౌకర్యం తదితర మౌలిక అంశాలు, అభివృద్ధి గురించి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండి లబ్ధిదారులకు అవగాహన కల్పించటం ద్వారా గృహ నిర్మాణాలు అందరూ ప్రారంభించుకునేలా చూడాలన్నారు. గృహ నిర్మాణాలకు నీటిసరఫరా కోసం ఎనిమిది బోర్లు ఏర్పాటు చేశామని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. సరఫరా చేస్తున్న నీటిని కలెక్టర్ రుచి చూసి నిర్మాణాలకు వినియోగించుకోవచ్చునన్నారు. ఉయ్యూరు అర్బన్ లబ్ధిదారుల కోసం 36 ఎకరాల్లో 2004 మందికి ప్లాట్లు కేటాయించామన్నారు. గృహ నిర్మాణానికి 1710 మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేయించినట్లు అధికారులు నివేదించారు. బిలో పేస్మెంట్ లెవెల్‌లో 824 గృహాలు ఉన్నాయ అధికారులు తెలుపగా, వీటి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండాలని ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. గహ నిర్మాణానికి ప్రభుత్వం మూడు ఆప్షన్లు ఇచ్చిందన్నారు. కాంట్రాక్టర్ ద్వారా నిర్మించే గృహాలు త్వరగా నిర్మించేలా చూడాలన్నారు. జాప్యం చేస్తే సహించబోమన్నారు. గృహ నిర్మాణ అధికారులు సిబ్బంది, ఎమినిటీస్ సెక్రటరీలతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ప్రతిరోజూ గృహ నిర్మాణ ప్రగతిపై పోస్ట్‌లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ మస్తాన్, ఎంపిడిఒ విమాదేవి, స్థానిక కౌన్సిలర్ జి.సుధాకర్‌బాబు, గృహనిర్మాణ, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసేలా కృషిచేస్తున్న వాలంటీర్ల సేవలు ప్రసంశనీయమని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ కొనియాడారు. పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకులోని కళ్యాణ మండపంలో గ్రామవాలంటీర్లకు బుధవారం ఘన సన్మానం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. ఆయా పథకాలను పారదర్శకంగా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించటంలో వాలంటీర్లు చేస్తున్న అభినందనీయమన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చాలా ఆలస్యమయ్యేదన్నారు. జన్మభూమి కమిటీల వారు కమీషన్లు తీసుకునేవారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్ రావాలంటే ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. విద్య, వైద్యం,ఆరోగ్యం, వ్యవసాయం, పాడి, పరిశ్రమల అభివృద్ధికి సిఎం జగన్ నిరంతరం కృషిచేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ సుధా ప్రవీణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, పంచాయతీరాజ్ ఎఇ శరాబందిరాజు, సిఐ ఎన్.చలపతిరావు, ఎస్ఐ సత్యనారాయణ, హౌసింగ్ ఎఇ ప్రసాద్, హనుమంతపురం సర్పంచ్ కలపాల రాంబాబు, వైసిపి నాయకులు పాతూరు చంద్రపాల్, శొంఠి వెంకటేశ్వరావు, మారపాక మహేశ్వరరావు, బొల్లా రాంబాబు, పమిడిముక్కల ఎంపీటీసీ గురిందపల్లి వంశీ, కొడాలి రాంబాబు, వేమూరి రమేష్, కనుమూరి వెంకటేశ్వరావు, ఫత్తేలంక గ్రామ సర్పంచ్ ఉదయతుల్లా, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సతీష్ అక్కినేని, పమిడిముక్కల కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మైనేని కోటేశ్వరరావు, లంకపల్లి గ్రామ కార్యదర్శి విజయదుర్గ, తాడంకి గ్రామ కార్యదర్శి సునీత, స్థానిక ఏఎన్ఎం వెంకటలక్ష్మి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



వీరంకిలాకులో వాలంటీర్లను సత్కరిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

162 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత 162 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ 38 ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ



అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన 162 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేశామన్నారు. ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించలేదన్నారు. మొదటి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు కానివారు రాష్ట్ర సమాచార శాఖ ఆన్ లైన్ వెబ్సైట్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్లోడ్ చేయాల్సిన డాక్యుమెంట్లను అప్లోడ్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు అక్రిడిటేషన్లు రెండో విడతలో మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉప సంచాలకులు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి(డిఐ పీఆర్వో) ఎం.వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు, కార్మికశాఖాధికారి జి.విజయసారధి, రైల్వే అధికారి అమీర్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, సాక్షి పాత్రికేయులు ఏ.శేషుబాబు, ఆంధ్రప్రభ బ్యూరో పైడేశ్వరరావు, ఎన్టీవీ పాత్రికేయులు కె.గణేష్ కుమార్, సాక్షి టీవీ పాత్రికేయులు రాజేంద్రప్రసాద్, కృష్ణజ్యోతి ఎడిటర్ ఇన్ చీఫ్ ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలి

ప్రజాశక్తి-గన్నవరం

క్రీడాప్రాధికార సంస్థ ద్వారా నిర్వహించే వేసవి క్రీడా శిక్షణా శిభిరాలు ఉత్తమ క్రీడాకారుల రూపకల్పన కోసమేనని కృష్ణాజిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి కె.ఝాన్సీలక్ష్మి అన్నారు.



వేసవి శిక్షణా శిబిరానికి హాజరైన క్రీడాకారులు వీరే...

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం దావాజీగూడెంలో నెల రోజుల పాటు నిర్వహించిన వేసవి క్రీడా శిభిరాలు (కబడ్డీ, ఫెన్సింగ్, హ్యాండ్ బాల్, వాలీబాల్) ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. శిక్షకులు ధనియాల నాగరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. గన్నవరం ప్రాంతంలో స్టేడియం నిర్మాణానికి గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆశీస్సులు అందించాలని కోరారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని మాటాడారు. శిక్షకులకు ఝాన్సీ క్రీడా పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు నిడమర్తి నాగేశ్వరరావు, జలసూత్రం రామ్మోహన్, నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త దాసరి శ్రీ హర్ష, వాకర్స్ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసరావు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరావు, బాలకృష్ణారావు, ప్రసాదరావు, సుబ్బారావు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మీరాసాహెబ్, తాన్యగిరి రాజు, క్రీడాకారులు, తల్లి దండ్రులు తది తరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ బ్రాంచ్ నందు బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రమేష్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షహనాజ్ షేక్, పల్మనాలాజిస్ట్ డాక్టర్ టి.కార్తిక్ ఈ శిబిరంలో పాల్గొని 202 మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. వారికి వైద్య సలహాలు, సూచనలు చేశారు. అందరికి ఉచితంగా ఎకో, ఇసిజి, షుగర్ మరియు బీపీ టెస్ట్‌లను నిర్వహించారు.



వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: సిఎం జగన్ వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మంచి చేస్తున్నారని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం చేపల మార్కెట్ వద్ద 51, 52, 53, 54 డివిజన్ల వార్డు సచివాలయాల్లో సేవలందిస్తున్న వార్డు వలంటీర్లందరికీ పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పాజీరావు, అబ్దుల్ అర్షద్ అకిబ్, వైసీపీ నాయకులు తంగెళ్ల రామచంద్రరావు, పిళ్ల రవి, గురుమహంతు మహేష్, విశ్వనాధ రవి, చాన్ భాయ్, అశోక్, సురేష్, ముదిలి ప్రసన్న, అన్వర్, పాతిన విజయ్‌కుమార్, బూదాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో బీసీలకు ప్రత్యేక చట్టం తెస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ప్రకటించినందుకు కృతజ్ఞతగా నగరాల నాయకులు బుధవారం కోమల విలాస్ సెంటర్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



అనంతరం ప్రజలకు మజ్జిగ, పండ్ల రసం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల సాధికార కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుకాసి సరిత, నియోజకవర్గ వర్గ తెలుగు యువత అధ్యక్షడు మాధవ, తెలుగు దేశం పార్టీ నాయకులు ఈది సాంబశివరావు, రాష్ట్ర బీసీ నాయకులు గూడేల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మద్య నిషేధంతోనే మహిళాభివృద్ధి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సంపూర్ణ మద్య నిషేధం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం



గాంధీనగర్‌లోని ధర్నా చౌక్ వద్ద గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాగరాజన్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ముగిసాయి. గత నాలుగు రోజులుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నాగరాజన్ చేపట్టిన దీక్షను సీనియర్ సిటిజన్ విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు. తొలుత మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు గాంధీ నాగరాజన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శివనారాయణ్ జ్యూయలర్స్‌కు గిన్నీస్ రికార్డు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: శివనారాయణ్ జ్యూయలర్స్ ప్రయివేట్ లిమిటెడ్ నాణ్యతా ప్రమాణాలతో ఆభరణాలను అందిస్తున్నందుకు ఎనిమిది గిన్నిస్ రికార్డులను సాధించినట్లు సంస్థ ప్రతినిధి రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ ఆభరణాలలో అగ్రస్థానంలో ఉన్న తమ సంస్థ అత్యుత్తమ ఆభరణాలను అందించడంలో ముందుం టుందని తెలిపారు. తమ సంస్థ అభివృద్ధితో పాటు రానున్న కాలంలో ఇంకా మంచి ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తమ షోరూమ్‌లలో ఎక్స్‌పెరిమెంటల్ జోన్ రికార్డు బ్రేకింగ్ ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఊపిరితిత్తుల కేన్సర్ వ్యాధులకు కారణమయ్యే పొగాకు, గుట్కా, ఖైనీ వంటి మత్తు పదార్థాలను దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగంతో ఊపిరితిత్తులు దెబ్బతిని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యామోహంలో పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని సూచించారు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థల ద్వారా కళాశాలల్లో, విద్యాసంస్థల్లో పొగాకు దుష్ఫలితాలపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడిన వారు మానుకునేందుకు జిల్లా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య, కేంద్రాల్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18004252024 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా ఆన్‌లైన్ కౌన్సిలింగ్ తీసుకోవచ్చన్నారు. నగర మేయర్ రాయన్న భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. పొగాకు వినియోగం తగ్గించేందుకు నగరపాలక సంస్థ కూడా కొన్ని చర్యలను తీసుకుంటోందన్నారు. ఇంద్రకీలాద్రిపై కూడా టోబాకో ఫ్రీ జోన్‌గా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు



ఎండి.రుహుల్లా, డియంహెచ్‌వో డా.యం.సుహాసిని, ఎన్‌టిసిపి స్టేట్ నోడల్ ఆఫీసర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, టోబాకో లీగల్ కన్సల్‌టెంట్ జి.శివ, ఎన్‌సిడిసిడి స్టేట్ కన్సల్‌టెంట్ డా. వి సౌజన్యలక్ష్మి, అడిషనల్ డియంహెచ్‌వో డా.ఉషారాణి, ప్రోగామ్ ఇన్‌చార్జ్ డా వి.మోతిబాబు, డిసియం హరిష్, చైల్డ్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ ఆరవ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతోనే విద్యాభివృద్ధి

సమగ్ర శిక్షా పథక సంచాలకులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

బాల్య దశ నుంచే పిల్లల్లో విద్యాభివద్ధి పెంపొందించడానికి, పాఠశాల అభివద్ధి కోసం వినూత్న ఆలోచనలు సష్టించాలని, తద్వారా వచ్చిన ఫలితాల దష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరుస్తామని సమగ్ర శిక్షా పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. వార్షిక పని ప్రణాళిక మరియు బడ్జెట్ (వర్క్ షాప్ ఆన్ యాన్యూల్ వర్క్ ప్లాన్ అండ్ బడ్జెట్) అంశంపై మూడు రోజుల కార్యశాల బుదవారం నగరంలోనీ హొటల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో ఫౌండేషనల్ స్కూళ్ల అభివద్ధి చెందేలా, విద్యార్థుల్లో అభ్యసనాంతరాలను గుర్తించి విద్యార్థులకు, ఉపాధ్యాయులుకు శిక్షణ ఇవ్వాలని, అన్నారు. పాఠశాల స్థాయి ప్రణాళికలో తల్లిదండ్రుల కమిటీని కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యశాలలో సమగ్రశిక్షా జాయింట్ డైరెక్టర్ (స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్) సీహెచ్.వాసుదేవరావు , స్టేట్ అకడమిక్ మోనటరింగ్ అధికారి బి.విజయ్ భాస్కర్, సత్యా-



కైవల్య సంస్థ ప్రతినిధులు ఆకాంక్ష, రవితేజ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా, ఎస్సీఈఆర్టీ సిబ్బంది, డైట్ ప్రిన్సిపాళ్ళు, జిల్లా వత్తి విద్యాశాఖాధికారులు, జీసీడీవోలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్ఓలు, ప్లానింగ్ కో ఆర్డినేటర్లు, ఏఎస్ఓలు తదితరులు పాల్గొన్నారు. స్కూల్ హేబిటేషన్, క్లస్టర్, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యశాల ద్వారా నేర్చుకున్న విషయాలను జిల్లా, మండలస్థాయిలో కూడా అవగాహన పరచాలని, అవసరమైన శిక్షణా కరదీపికలను రూపొందించాలని ఎస్పీడీ అధికారులను ఆదేశించారు.

నేటి నుండి ఇగ్నో పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే జూన్ 2023 టర్మ్ ఎండ్ పరీక్షలు జూన్ 1వ తేదీ నుండి జులై 7 తేదీ వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఇంచార్జ్, రీజినల్ డైరెక్టర్ డా. కె. సుమలత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో ఏడు పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, ఆదోని మరియు అనంతపురంలలో ఏర్పాటు చేశారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్స్‌ను ఇగ్నో వెబ్ సైట్ నందు అందుబాటులో ఉంచబడ్డాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్‌ని ఇగ్నో విశ్వవిద్యాలయపు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబందించి అభ్యర్థులు తమ తమ అధ్యయన కేంద్రాలను సంప్రదించాలని డా. కె. సుమలత పేర్కొన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

కృష్ణ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: తెలుగు చలన చిత్రానికి సరికొత్త నిర్వచనం చెప్పి సాహస చిత్రాలకు అంతులేని బలం సూపర్ స్టార్ కృష్ణ ఇచ్చారని టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ కొనియాడారు. బుధవారం సూపర్ స్టార్ కృష్ణ అభిమానుల సంఘం కంబాల దుర్గారావు మిత్రబందం సారథ్యంలో కృష్ణ ప్రజాశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో కష్ణ 80వ జయంతి వేడుకలు చిట్టి పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ:గా ఎంఎస్. బేగ్ కేక్ కట్ చేశారు. అనంతరం అన్న సంతర్పణ,పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, 47వ డివిజన్ అధ్యక్షులు కూరాకుల మలేశ్వరావు, ఎర్ర రామారావు, కత్తి దేవిడ్ పాల్గొన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పరిధిలోని 11 కె.వి. గాంధీ బొమ్మ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా క్రింద తెలియపరచిన ప్రాంతాలలో ఈ నెల 1వ తేదీ గురువారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు భవానీపురం ప్రాంతంలోని బ్యాంకు సెంటర్, సుధాకర్ మెడికల్ షాప్ రోడ్డు, గాంధీ బొమ్మల రోడ్, చర్చ్ రోడ్, కోళ్లఫారం రోడ్, డాల్ఫిన్ బార్ రోడ్ మరియు ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్‌లలో విద్యుత్ నిలిపివేయబడుతుందని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపిని కలిసిన ఆకుల శ్రీనివాసకుమార్

ప్రజాశక్తి-భవానీపురం: ఎన్టీఆర్ జిల్లా వైసిపి ఇంఛార్జ్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని బుధవారం వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ గుంటూరు నగరంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని శాలువాతో ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అల్లం పూర్ణచంద్రరావు, సలీం ఫర్వేజ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల్లేని సమాజాన్ని నిర్మిద్దాం : రమేష్



మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆరవ రమేష్

ప్రజాశక్తి-వన్‌టౌన్: బాలలందరూ ఆనందంగా ఉండే సమాజాన్ని, బాల్య వివాహాలు లేని సమాజాన్ని, అందరూ కలిసి నిర్మించాలని, ఆపదలో ఉన్న బాలలకు అండగా చైల్డ్ లైన్-1098 ఉంటుందని చైల్డ్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్ అన్నారు. స్థానిక వించిపేట వార్డు సచివాలయం 174, 186 ఆవరణలో.చైల్డ్ లైన్ -1098, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ వారి ఆధ్వర్యంలో బుధవారం మహిళా పోలీస్ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు 18 ఏళ్లలోపు ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాలలు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నా కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను బాల కార్మికులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలలందరూ చదువుకొని ఉన్నత స్థితికి రావాలని కోరారు. అలాగే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. బిఐడిఆర్ఎస్ ఎన్‌జిఓ సెక్రటరీ కె. ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ బాలలు చదువు ద్వారానే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత అందరి బాధ్యత, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కలిసి నడుద్దాం అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సెంటర్ కో-ఆర్డినేటర్ పి నాగరాజు, టీం సభ్యులు అబ్రహం, స్వరూప, ప్రవీణ్ స్థానిక సచివాలయం మహిళా పోలీసులు సిహెచ్.భారతి, బి. భవ్య, ఐసిడిఎస్ సిబ్బంది కె.లక్ష్మి, వి.ప్రణిత తదితరులు పాల్గొన్నారు.